నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
06.
25 అక్టోబర్ 2023
పేజీలు 8

**లోకేశ్వరరావు సజ్జా**

ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వరరావు సజ్జా 'ఆసియా బెస్ట్ రీసెర్చ్ అవార్డ్ ఇన్ కార్డియాక్ సర్జరీస్'ను అందుకున్నారు. తమిళనాడులో అక్టోబర్ 3న జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. మహిళల్లో కరోనరీ ఆర్టరీ బైపాస్ సర్జరీలపై ఆయన చేసిన అధ్యయనాలకు ఈ అవార్డు దక్కింది. ఈ అధ్యయన ఫలితాలను ఇండియన్ జర్నల్ ఆఫ్ థొరాసిక్ అండ్ కార్డియోవాస్కులర్ సర్జరీ పత్రిక ప్రచురించింది. ఆయన ఇటీవల ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్నారు.

# దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ తలసరి ఆదాయం ఎంత?




## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు- పథకాలు

**1. జతపరచండి.**

| పథకం / కార్యక్రమం | నినాదం |
|---|---|
| ఎ. కేసీఆర్ కిట్ | 1. ఫర్ యూ... విత్ యూ ఆల్వేస్ |
| బి. జనహిత | 2. అమ్మకు ఆత్మీయతతో- బిడ్డకు ప్రేమతో |
| సి. మిషన్ భగీరథ | 3. సామాన్యుడికి చేయూత |
| డి. షీ టీమ్స్ | 4. ఇంటింటికి తాగునీరు- ఇల్లాలి కష్టాలు తీరు |

1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-2, బి-4, సి-2, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**2. తెలంగాణ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని పోలిన కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం**
1) మిషన్ జల్ మిషన్
2) నేషనల్ జల్ మిషన్
3) మిషన్ వాటర్‌గ్రిడ్
4) మిషన్ జల్ సంపర్క్‌క్రాంతి

**3. ఆరోగ్య మహిళ కార్యక్రమం నినాదం**
1) మహిళల ఆరోగ్యం రాష్ట్రానికి సౌభాగ్యం
2) మహిళల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం
3) మహిళల ఆరోగ్యం ఇంటింటికి సౌభాగ్యం
4) మహిళల ఆరోగ్యం ప్రపంచానికి సౌభాగ్యం

**4. జాతీయ జనాభా కమిషన్ అంచనా ప్రకారం 2022 నాటికి తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాలో పట్టణ జనాభా శాతం ఎంత?**
1) 40.84 2) 42.84
3) 44.84 4) 46.84

**5. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థలను ఎక్కువగా కలిగి ఉన్న మొదటి జిల్లా రంగారెడ్డి కాగా రెండో జిల్లా ఏది?**
1) కరీంనగర్ 2) హైదరాబాద్
3) మేడ్చల్-మల్కాజిగిరి
4) నిజామాబాద్

**6. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు కేవలం రెండు మాత్రమే ఉండగా 2014-20 మధ్య కాలంలో కొత్తగా ఏర్పాటు చేసినవి ఎన్ని?**
1) 6 2) 8 3) 10 4) 12

**7. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పథకం గురించి సరైనవి ఏవి?**
ఎ. ఈ పథకాన్ని 2015లో ప్రారంభించారు
బి. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలంటే పేదరిక రేఖకు దిగువన ఉండాలి. ఆహార భద్రత కార్డును తప్పనిసరిగా కలిగి ఉండాలి
సి. ఈ పథకం కింద 560 చదరపు గజాల విస్తీర్ణంలో డబుల్ బెడ్ రూం, ఒక హాల్, కిచెన్, రెండు వాష్‌రూమ్స్ నిర్మించి 75 శాతం సబ్సిడీతో అర్హులైన లబ్ధిదారులకు అందిస్తుంది
డి. ఇంటి పట్టాను కుటుంబ యజమాని పేరుతో అందిస్తారు
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, డి

**8. 2014-15లో తెలంగాణలో ఐటీ ఎగుమతుల విలువ రూ.66,276 కోట్లు ఉండగా 2021-22 నాటికి ఎంతకు పెరిగింది?**
1) రూ.1,09,219 కోట్లు
2) రూ.1,28,807 కోట్లు
3) రూ.1,45,522 కోట్లు
4) రూ.1,83,569 కోట్లు

**9. దేశంలోని ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా శాతం ఎంత?**
1) 10 2) 12 3) 14 4) 16

**10. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ పాలసీ-2 (2022-2026) లక్ష్యం?**
ఎ. 2026 నాటికి ఐటీ ఎగుమతుల విలువను రూ.3 లక్షల కోట్లకు పెంచాలి
బి. 2026 నాటికి ఐటీ రంగంలో ప్రత్యక్ష ఉపాధి కల్పనను రూ.10 లక్షలకు పెంచాలి
సి. 2026 నాటికి టీ-ఫైబర్ పనులను కనీసం 75 శాతం వరకు పూర్తి చేసి 5 జీ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తేవాలి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**11. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన రూరల్ టెక్ పాలసీ లక్ష్యం?**
1) గ్రామీణ యువతకు స్వయం ఉపాధి కల్పించడం
2) గ్రామీణ మహిళలకు డిజిటల్ సాంకేతికతను అందించడం
3) గ్రామీణ యువతకు డిజిటల్ అక్షరాస్యతను అందించడం
4) గ్రామీణ తెలంగాణలో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడం

**12. డిజిటల్ తెలంగాణ కార్యక్రమం**
ఎ. ఈ కార్యక్రమాన్ని 2015లో ప్రారంభించారు
బి. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తిని డిజిటల్ అక్షరాస్యునిగా తయారు చేయడం
సి. ఈ కార్యక్రమం ద్వారా మీ-సేవా కార్యక్రమాలను విస్తరించి మొబైల్ పరిపాలనను (M -Governance) అందించడం
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**13. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన TASK కార్యక్రమం దేనికి సంబంధించింది?**
ఎ. పరిశ్రమలకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించడం
బి. యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం
సి. పరిశ్రమలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయడం
1) ఎ 2) బి 3) ఎ, సి 4) ఎ, బి

**14. కింది వాటిలో సరైన స్టేట్‌మెంట్స్‌ను గుర్తించండి.**
ఎ. గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం
బి. ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ బ్యారేజ్ సామర్థ్యం 36 టీఎంసీలు
సి. రాష్ట్రంలో ప్రధానమైన ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా 75 లక్షల ఎకరాలకు సాగు నీరు లభించనున్నది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**15. 2014లో రాష్ట్రంలో ఐటీ ఎగుమతుల విలువ 57 వేల 258 కోట్లు కాగా 2023 నాటికి ఈ విలువ ఎంత?**
1) రూ.2 లక్షల 31 వేల కోట్లు
2) రూ.3 లక్షల 41 వేల కోట్లు
3) రూ.3 లక్షల 21 వేల కోట్లు
4) రూ.2 లక్షల 41 వేల కోట్లు

**16. హైదరాబాద్‌లో మెట్రోరైలు సౌకర్యాన్ని ఎన్ని కిలోమీటర్ల వరకు విస్తరించనున్నారు?**
1) 315 2) 415
3) 515 4) 615

**17. తలసరి ఆదాయం విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ తలసరి ఆదాయం?**
1) రూ.2,12,398
2) రూ.3,12,398
3) రూ.3,42,398
4) రూ.3.32,398

**18. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి సరైన స్టేట్‌మెంట్‌ను గుర్తించండి.**
1) ఈ ప్రాజెక్ట్ ద్వారా 8 జిల్లాల్లోని 14.40 లక్షల ఎకరాలకు సాగునీరు, 1226 గ్రామాలకు తాగునీరు అందుతుంది
2) ఈ ప్రాజెక్ట్ ద్వారా 6 జిల్లాల్లోని 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 1226 గ్రామాలకు తాగునీరు అందుతుంది
3) ఈ ప్రాజెక్ట్ ద్వారా 6 జిల్లాల్లోని 20.20 లక్షల ఎకరాలకు సాగునీరు, 1320 గ్రామాలకు తాగునీరు అందుతుంది
4) ఈ ప్రాజెక్ట్ ద్వారా 10 జిల్లాల్లోని 14.20 లక్షల ఎకరాలకు సాగునీరు, 1400 గ్రామాలకు తాగునీరు అందుతుంది

**19. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
1) 2016 2) 2017
3) 2018 4) 2019

**20. దివ్యాంగుల అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్?**
1) 155325 2) 155326
3) 155327 4) 155328

**21. తెలంగాణలో భూ రికార్డుల సమీకృత నిర్వహణ కోసం ధరణి పోర్టల్‌ను ఎప్పుడు ప్రారంభించారు?**
1) 2019, అక్టోబర్ 29
2) 2019, సెప్టెంబర్ 29
3) 2020, అక్టోబర్ 29
4) 2021, సెప్టెంబర్ 29

**22. పేదరిక రేఖకు దిగువన ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) వివేకానంద స్కీం
2) బ్రాహ్మణ స్కాలర్‌షిప్
3) దయానంద సరస్వతి స్కీం
4) శ్రీరామానుజ స్కీం

**23. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ధ్రువ పోర్టల్ దేనికి సంబంధించింది?**
1) మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి అందించడానికి రూపొందించిన మొదటి ఆన్‌లైన్ వేదిక
2) మానవ అక్రమ రవాణా అంశంపై సమాచారం, వనరులను అందించడానికి రూపొందించిన మొదటి సమగ్ర ఆన్‌లైన్ వేదిక
3) బాలలపై జరుగుతున్న అకృత్యాల నివారణకు రూపొందించిన మొదటి సమగ్ర ఆన్‌లైన్ వేదిక
4) వృద్ధులపై జరుగుతున్న హింసను నివారించడానికి రూపొందించిన మొదటి సమగ్ర ఆన్‌లైన్ వేదిక

**24. రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థ పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయడం కోసం, అధికారుల్లో జవాబుదారీతనం కోసం రూపొందించిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ (24X 7) నంబర్లు?**
1) 1967, 1800 42500 333
2) 1977, 1800 42500 444
3) 1987, 1800 42500 555
4) 1957, 1800 42600 333

**25. పాస్‌పోర్టుల వెరిఫికేషన్ జారీ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన మొబైల్ అప్లికేషన్ పేరు?**
1) VERYFAST
2) VERYEARLY
3) QUICK VERIFY
4) VIDESHI FAST

**26. మై జీహెచ్ఎంసీ యాప్‌నకు సంబంధించి సరైన స్టేట్‌మెంట్స్**
ఎ. ఈ యాప్ ద్వారా పౌరులకు ఐదు ముఖ్యమైన సేవలను అందించడం
బి. ఈ యాప్ ద్వారా ఆస్తిపన్ను ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపు, లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ అప్లికేషన్ల స్టేటస్‌ను తెలుసుకోవచ్చు
సి. ఈ యాప్ ద్వారా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**27. ఆర్టీసీ బస్సులు, ఎంఎంటీఎస్ రైళ్లు, మెట్రో రైళ్లు, ప్రైవేట్ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన యాప్?**
1) టీ- రవాణా 2) టీ- సవారీ
3) టీ- మానస 4) టీ- కోదండపాణి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2.2 | 3.3 | 4.4 |
| 5.3 | 6.2 | 7.1 | 8.4 |
| 9.2 | 10.3 | 11.3 | 12.4 |
| 13.4 | 14.4 | 15.4 | 16.2 |
| 17.2 | 18.2 | 19.2 | 20.2 |
| 21.3 | 22.4 | 23.2 | 24.1 |
| 25.1 | 26.3 | 27.2 | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827



**మొదటి పేజీ తరువాయి..**

| కోర్సులు | కాల వ్యవధులు |
|---|---|
| పీహెచ్‌డీ<br>ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ పీహెచ్‌డీ<br>ఎమ్మెస్సీ ప్రోగ్రామ్ | ఐదేండ్లు<br>ఆరేండ్లు<br>వేర్వేరుగా ఉన్నాయి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు. |

**బయాలజీ @ జేజీఈఈబీఐఎల్ఎస్**
- టీఐఎఫ్ఆర్ నిర్వహించే జాతీయస్థాయి జీఎస్-2024 బయాలజీ పరీక్షను జాయింట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఫర్ బయాలజీ అండ్ ఇంటర్‌డిసిప్లినరీ లైఫ్ సైన్సెస్ (జేజీఈఈబీఐఎల్ఎస్)గా పిలుస్తారు.

**ఈ టెస్ట్ ద్వారా ప్రవేశాలు కల్పించే సంస్థలు**
- ముంబైలోని అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ ట్రీట్‌మెంట్, రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ క్యాన్సర్
- అశోకా యూనివర్సిటీ, కోల్‌కతాలోని బోస్ ఇన్‌స్టిట్యూట్, సీసీఎంబీ, సీడీఎఫ్‌డీ, ఐసర్ (బరంపూర్, కోల్‌కతా, పుణె, తిరువనంతపురం, తిరుపతి), ఎంఎస్ఎల్ఎస్, ఎన్‌బీఆర్‌సీ, ఎన్‌సీసీఎస్, ఎన్ఐబీఎంజీ, ఎన్ఐఐ, భువనేశ్వర్‌లోని నైసర్, ఎస్ఐఎన్‌పీ, టీహెచ్ఎస్‌టీఐ, టీఐఎఫ్ఆర్ (ముంబై, బెంగళూరు, హైదరాబాద్)